ఎప్పుడో ఒకనాడు మృత్యుదేవత తమ ఇంట్లో నూ అడుగుపెట్టుందన్న విషయాన్ని తలుచుకోడానికి ఇష్టపడరు, సాధారణంగా, ఆనందాన్నే కాంక్షించే మానవులు.

అన్ని ఊళ్లలాంటిదే ఆ ఊరూను.

"ఇలా అవసర మొస్తుందంటే మరో నాడు పుచ్చుకునిఉండు నామదం. చూస్తున్నారుగదూ, ఎంత నీరసంగా ఉన్నానో! ఇప్పుడే నాలుగు చారుమెతుకులు తిందామని వెళ్తున్నాను; మరేమీ అనుకోకండి."

"నా కిటువంటి పిచ్చిపిచ్చినమ్మకాలేవు గాని మా అత్తగారు వీలుకాదంటున్నారండీ. మా కోడలు, తెలుసుగదూ, ఇప్పుడయిదో నెల-కాకపోతే కాకిచేత కబురుపంపినా నే సిద్ధమేగదా!"

"ఈ వాళ మా సూపర్నెంటు దొరగారు వస్తున్నారు-చూడండీ, అధికారి వచ్చినప్పుడే లోటువచ్చినా పీకలు తెగిపోతాయి. ఈ బాదరబందీ లేకపోతే తప్పకుండా........"

"మసీలిముద్దలు, వేసిన కాలు తియ్యలేకుండా ఉన్నారు అమ్మా నాన్నాను.

శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి

మేము రావడం తప్పటం; ఏటుబోయి ఎటొచ్చినా ప్రపంచం మా మీద నింద వేస్తుంది. ఈ సంగతి తెలియక మేమే రావా లనుకుని బయల్దేరుతున్నాం గాని......"

"మధ్యాహ్నం రెండు గంటలబండ్లో ప్రయాణం పెట్టుకున్నాం, ఇంకా కర్రాకంపా వగైరాలు సర్దుకోవడమే పూర్తికాలేదు. క్షమించండీసారికి.....'

"అవసరం వచ్చిన కుటుంబాలు మరోసారి సాకులుపెట్టేవాళ్లవుతున్నారు, సాకులు పెట్టేవాళ్లకే ఇంకోసారి అవసరాలు వస్తున్నాయి కాని ధోరణిమటుకిదే ఇంచుమించుప్రతిసారీ, వెళ్లకుండా తప్పించుకోడానికా ఊళ్లో.

అటువంటి ఊరికి హైస్కూలుమాష్టరుగా వచ్చారు సన్యాసంతులుగారు తమ ముప్ఫయి రెండవ ఏట, కొత్తగా బి. యుడి. ప్యాసై. తక్కిన దేశాలో అయితే మామూలు మనిషిగానో అంతకంటే తక్కువ విగ్రహపుష్టికలవాడుగానో ఎంచబడవలసిన ఆయన దుర్బలులకు పుట్టినిల్లయిన ఈ దేశంలో మటుకు ఏపైనా మనిషిగానే పరిగణింపబడతారు. ఒక్క స్కూలుకు వెళ్లేటప్పుడు తప్ప తక్కిన అన్నివేళల్లోనూ ఆయన కాషాయబట్టలే కట్టుకోవడము చూసి చాలా మంది అనుకున్నారిత డెవడో వింతమనిషిరా అని.

ఆయనా ఊరికి వచ్చిన నెలరోజుల కొకనాటి సాయంత్రం అప్పుడే స్కూలు నుండి వచ్చి బట్టలు మార్చుకుంటుండగా, ఇంటివాళ్లు నివసిస్తున్న అంతలిభాగపు వసారాలోనుండి ఒక సంభాషణ వినపడిందాయనకు.

ఇంటిఆయన: "పాపం పోయాడన్న మాట నరసింహం. ఎంత ఘోరం, ఎంత ఘోరం! చిన్నవాడేను..."

బొంగురుగా ఉన్న ఎవరిదో కొత్త గొంతు - "ఏదీ ఇంకా దసరకు ముప్ఫయ్యేడుకాబోలు నిండుతుంది."

ఇంటాయిన: "ఎంత కష్ట మెంత కష్టం!"

కొత్తగొంతు: "ముగ్గురం కుదిరాం గాని నాలుగోచెయ్యి కనిపించటం లేదు. ఎలాగన్నా తమరు శ్రమనకోకుండా రావాలి. శర్మ మీకు మరీ మరీ చెప్పమన్నాడు—"

ఇంటాయిన: "నిన్న రాత్రంతా ఒంటిమీద తెలివే లేకుండా ఉన్నాను. తెల్లవారుఝామునే విడిచింది జ్వరం."

ఇంటాయినతల్లి: "మరొకరెవర్నన్నా చూస్తే మంచిది. చన్నీళ్లు స్నానంచెయ్యడానికి వీలుకాదబ్బాయి."

తనతో రాత్రి పన్నెండుగంటలవరకూ భగవద్గీతమీద బాతాఖానీ కొట్టిన మనిషి జ్వరమని అబద్ధమాడడం విన్న సన్యాసంతులుగారి కాశ్చర్యమైంది. వెంటనే

పైకి వచ్చి "నేను వస్తానండీ—ఒక్క నిమిషముండండి" అన్నారు వతలివసారాలోని కొత్తపెద్దమనిషితో.

ఇచ్ఛాపూర్వకంగా అటువంటి పనికి వస్తామన్న గొంతు మొదటిసారిగా ఆ ఊళ్ళో విన్న ఆ పెద్దమనిషికళ్లల్లో ఆశ్చర్యమూ కృతజ్ఞతా మెరిసాయి.

ఇంగ్లీషు చదువుకున్నవాడసహ్యించుకోకుండా ఇటువంటిపనికి పూనుకోవడం చూసినవాళ్లందరూ ఆరాత్రి పలువిధాలుగా చెప్పుకున్నారా ఊళ్లో.

ఆరోజు మొదలైన వారి కీర్తిగానం రెండేళ్లపాటు ఇంచుమించుగా సాగింది. ఈ లోపుగా ఆయన పదిపన్నెండుకుటుంబాల కాపత్కాలాలలో సాయపడి తన మానవత్వానికి మెరుగు దిద్దుకున్నాడు. ఇంతే కాకుండా ఎన్నో ఇళ్లల్లో రోగకాలంలో సాయపడి పరిచర్యలు చేసి ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన మటకూడా దక్కిందాయనకు. నిజంసన్యాసులూ దొంగసన్యాసులూ మాత్రమే ఉపయోగించే కాషాయబట్టలా ఊళ్లో కాలక్రమాన పరోపకారానికి బయలుదేరే సన్న్యాపంతులుగారి ప్రత్యేకచిహ్నాలైనాయి.

ఆయనమీదా ఊరివాళ్లకు గల గౌరవభావానికి రామశాస్త్రిగారింట్లో తగిలింది తొలి దెబ్బ. శాస్త్రిగారి పెద్దకొడుకు పొలంనుండి వస్తుండగా పాముకరచి పోయాడని ఎవరో చెప్పారు స్కూలు కెళ్లామని బయల్దేరిన సన్న్యాపంతులుగారికి. వెంటనే ఆయన ఆదారిన పోయే కుర్రవాడొకణ్ణి పిలిచి సెలవుకాగితం రాసిచ్చి బట్టలు మార్చుకుని శాస్త్రిగారింటికి బయల్దేరి వెళ్లారు మనసులో గీతలోని శ్లోకాలు పారాయణ చేసుకుంటూ. తీరా అక్కడకు వెళ్లేసరికి మరణవార్త నిజం కాదని తేలింది. పాముకరిచినమాట నిజమేనట. ఒక అరగంట క్రిందట అనుమానంగా ఉండి అతన్ని వీధిలోనికి తీసుకురావడమూ బంధువు లందరూ ఆఖరుసారిగా సాముదాయికరోదనసత్కారం చెయ్యడం కూడా జరిగిందట. కాని ఇంతలో డాక్టరుగారు వచ్చి ఇంజక్షనేదో ఇవ్వడంతో బ్రతుకుతాడన్న ఆశ కలగడాన్ని మళ్లా అతన్ని గృహప్రవేశం చేయించారట.

అప్పుడే కొద్దిగా నిబ్బరం తెచ్చుకుని అరుగుమీద కూర్చుని చుట్టకాల్చుకుంటున్న శాస్త్రిగారికి గుండెల్లో రాయిపడ్డట్లయింది సన్న్యాపంతులుగార్నా రా గుమ్మంలో అడుగు పెట్టడంతోనే. ఆ కాషాయబట్టలు ఏదో రాబోయే అశుభానికి సూచకాలుగా కనిపించాయి వారి కళ్లకి.

పరిస్థితుల్నవగాహన చేసుకున్న పంతులుగారు లౌకికంగా ప్రవర్తించి అబ్బాయిని గురించి కుశలప్రశ్నలు వేసి వెళ్లిపోయారు. అతన్ని బ్రతికించినందుకు నీలకంఠేశ్వరస్వామివారికి మనస్సులో ధన్యవాదాలిస్తూ.

దురదృష్టవశాత్తూ ఆరాత్రే ఆ అబ్బాయి స్వర్గీయుడవడంతో శాస్త్రిగారింట్లో గుసగుసలు బయలుదేరాయి. కాని మర్నాడుదయానికి సన్న్యాపంతులుగారి సాహాయ్యం మటుకు అవసరం, కావడాన్ని, పైకెవరూ అయనవద్ద ఏమీ అనలేదు.

ఆరోజునుండీ మొదలైంది సన్న్యాపంతులుగారు అశుభానికి సూచకు లన్న అనుమానమా ఊళ్లో. అంతవరకూ కళ్లకింపుగా కనిపించిన ఆయన కాషాయబట్టలీ సంఘటన జరిగినప్పటినుండీ ఎక్కడో ఆ ఊరి బ్రాహ్మణకుటుంబాల్లో సంభవించిన లేక సంభవించబోయే మృత్యువుకుమటుకే ప్రథమ సూచకాలు కావడం మొదలుపెట్టాయి.

అసలు రోగకాలంలో సన్న్యాపంతులుగారే ఇంటికి వెళ్లినా వార్నదొకరకంగా చూడడం ఆరంభించారు లోకులు. రోగికి పరిచర్యలకూ సలహాలకూ పిలిచేవాళ్లు పిలవడం మానినా ఆయనమటుకు తన అలవాటుచొప్పున వెళ్లడం మానేవాడు కాదు. అయినగాని వస్తే ఎన్నో అనాలని మనసులో నిశ్చయం చేసుకున్న కుటుంబీకులు కూడా ఆయన రావడంతోనే ఆ ముఖవర్చస్సూ మాటల చల్లదనమూ చూసి ఏమీ అనలేకపోయేవారు. ఆయన వచ్చి వెళ్లిన వెంటనే ఏ ఆపదా రాకుండా కాపాడడానికి సత్యనారాయణవ్రతం చేస్తామనీ, ఇత్యాది ఏవో మొక్కులు మొక్కుకోవడం పరిపాటయిపోయింది. ఆ ఊరి బ్రాహ్మణస్త్రీలకూ, మానసికపరిణామంలో తత్తుల్యులే అయిన బ్రాహ్మణపురుషులకూ సన్న్యాపంతులుగారు వచ్చి వెళ్లిక ఏయింట్లోనైనా రోగి బతుకుతే అది భగవంతుని కృప మాత్రమే నని గట్టిగా నమ్ముతున్నారా ఊరివాళ్లు.

కొన్నాళ్ల కాయన ఎదుటనే కాదుగాని పక్కపక్కల గుసగుసలు ప్రారంభమైనాయి. రకరకాలుగా అనుకోవడం మొదలుపెట్టారు మనుషులు.

"అదుగో 'కాషాయగద్ద' బయల్దేరింది. ఎక్కడో పిట్టగిరిపోతున్నట్టున్నదే!"

"వచ్చాడూ యమధర్మరాజు! మరి ఆశ లేనట్లే!"

"అవసరముంటే పిలవరూ? ఎందుకు చెప్పాలని మళ్లా సిద్ధమవుతాడు కాషాయగుడ్డలూ వీడూ!"

(32-వ పేజీ చూడుడు)

జనీవా అంతర్జాతీయ కార్మికసమావేశానికివెళ్లిన భారతప్రతినిధులు శ్రీయుతులు జగజీవనరామ్, అనుగ్రహ నారాయణసిన్హాగారలు.

హాలుని గాథాసప్తశతి

(16-వ పేజీ తరువాయి)

కాలములో ఉద్భవించినది కాబట్టి, గాథాసప్తశతీనిర్మాణకాలము, దగ్గరదగ్గర రెండు వేలసంవత్సరాలకు అందుకొంటున్నది. పెక్కు సభ్యజాతుల ప్రబలమైన సమాజములో, ఏ ఒక సభ్యతాశ్రీ కూడా అడుగిడని ఆ కాలములోగూడా, భారతదేశములో అపూర్వమైన ఇట్టి ధ్వనికావ్యము నిర్మింపబడినది; సభ్యత, సంపూర్ణవికాసమును పొందినపిదపకూడా, ఈ కావ్యమునకు ప్రాతిద్వంద్వ్యము నభూతో న భవిష్యతిఅయినది! అని అంటే, ఈకావ్యముయొక్క ఉత్తమోత్తమత, స్వయముగా ప్రకటమవుతున్నది.

అంతేగాక - ఈ మహాకావ్యము, సాహిత్యశాస్త్రములో పరిభాషింపబడిన సర్వలక్షణములతోను సులక్షితమై ఒప్పుచున్నది. సహృదయానందకరముగా, రసికజనమనోహరముగా, పసుపడి, వైశిష్ట్యమును పొందేలాగు, ఈ కావ్యములో, అలంకారములు, మంజులపదగుంఫముతో, సహజసుందరమైన కావ్యస్వరూపము శోభావంతమై విలసిల్లునటు, సంజితములై ఉన్నవి. 'కావ్యాత్మ' అని పొగడబడు రససామ్రాజ్యమీ కావ్యముతో ముఖ్యముగా కలయింపబడినది. చమత్కారమైన యత్కించిత్ వ్యంగ్యమేని కాకుండా, ఏ పద్యముకూడా, ఈ కోశములో సంగ్రహింపబడలేదని ప్రతిజ్ఞాపూర్వకముగా ఉద్ఘోషించుటకు ఈ కావ్యము, సుసమర్థమై ఒప్పుతున్నది. ఇందులో, శృంగారరసము అంగి. అది, అంతటా, అవ్యాహతముగా విలసిల్లుతున్నది. ప్రసాదమాధుర్యాదిగుణములు అడుగడుగునా ఉజ్జ్వలములవుతున్నవి, అని వేరే చెప్పనక్కరలేదు. సరసములైన కావ్యములలో వాని ప్రవేశము అవశ్యము ఉండి తీరుతుందిగదా!

వేయేల? సకలశాస్త్రసారములు, లోకార్థములతో విదితమైనట్లు, గాథాసప్తశతీమహాకావ్యవైశిష్ట్యమును తెలిసికొనుటకు ఈ ఒక్క మాట చాలును. ఏమన-

"గాథాసప్తశతిని అనుసరించియే అన్ని లక్షణశాస్త్రములు ఘట్టినవి."

పనికిరాని పరోపకారి

(14-వ పేజీ తరువాయి)

"సన్నయ్య గాదు, పెద్దయ్య. అచ్చం కొద్దన్న అన్నగారే!"

"రాబందు కదిలిందిరోయ్!"

"ఎలా ఉంటే వీడి కెందుకు! శకునపక్షి-శకునపక్షి-అడిగాడంటే చాలు!"

ఈ సరసను జల్లుగా మొదలై చిటికిచిటికి గాలివానగింద మారింది చివరకు సన్నయ్యపంతులుగారిమీద అపవాదు. ఆయన మామూలుగా ఊరికే ఎవరింటికి వెళ్లినా ఆఇంట్లో ఎవరికో జబ్బు చేస్తుంది, ఒకవేళ తగ్గినా చచ్చినంత పని అవుతుంది అన్న నమ్మకం స్థిరపడింది.

కొన్నాళ్ళ పాటిదేమీ ఆయనకు తెలియ రాలేదు గాని చివరకు నెమ్మదిగా పరిస్థితి చాలావరకు బోధపడింది, కొంతమంది తన ఎదురుగానే, తనతో గాకపోయినా పక్కవాళ్లతో అనే మాటలు వినడాన్ని.

మనస్సులో చాలా ఖేదించారు "ఇలాంటిదేమి చెప్మ లోకం!" అని. అప్పటినుండి పిలుపు వస్తేనే కాని ఎవరింటికీ వెళ్లడం మానేసారాయన. పిలుపు వచ్చినప్పుడు ఎలాంటి కేసైనా తప్పక వెళ్లడంమటుకు మాన లేదు. కొన్నాళ్లవరకూ ఆయన్ను పిలిచేవారు తప్పనిసరై చాలమంది. కాని ఆమధ్య వచ్చిన కలరాలోజిల్లో విశ్వేశ్వరరావు గారింట్లో ఆయనతల్లి పోయినసాయంత్రమే భార్యకూడా పరమపదించడానికి మధ్యాహ్నం... వాహకత్వానికి వచ్చిన సన్నయ్యపంతులుగారే కారకుడన్నమాటా ఊళ్లో పాకిపోయినదగ్గరనుండీ ఆయన్ను మరెవరూ పిలవడమే మానేసారు, మరో విధంగా ఎంతకష్టమైనా.

సన్నయ్యపంతులుగారు కాలుపెట్టిన నాటినుంచీ నెలవారీమరణాల సగటుసంఖ్య ఆ ఊళ్లో హెచ్చయిందన్న అసత్యపు కబురొకటి యూనియన్ బోర్డు ఆఫీసులో పని చేస్తున్న ఇద్దరు ప్రబుద్ధుల మెదస్సులు సృష్టించి గాలిలో వదిలాయి ఒకనాటి మధ్యాహ్నం. అంతకుముందు జననమరణాలు రిజిష్టర్ చెయ్యాలన్న సంగతే తెలియకుండా, తెలిసినా మరిచిపోతూ, ఉండే వాళ్లమే, సన్నయ్యపంతులుగారు వచ్చిందగ్గరనుండీ మాత్రమే నా బొందో అని ఆయన పడే తాపత్రయంద్వారా ప్రతీజననమూ మరణమూ యూనియన్ రిజిష్టర్లలో కెక్కిందనీ అన్న నగ్నసత్యాన్ని ఆ ఊళ్లో ఎవ్వరూ తలపుకు తెచ్చుకోక ఆ పుకారుకు చిలవలూ పలవలూ కల్పించి ప్రచారమివ్వడం మొదలుపెట్టారు.

రోజురోజుకు ఆఫీసుకు ఊరి హైస్కూలు హెడ్మాష్టరుగారిమీద వచ్చే సంతకం ఉన్న, లేని, అనేకరకాల రిపోర్టుల బాధ పడలేని డిస్ట్రిక్టుబోర్డు మరో ఊరికి బదిలీ చేసింది, ఆ ఊరికి పనికిరాని పరోపకారి సన్నయ్యపంతులుగారిని.



ఇండోనీషియా రిపబ్లిక్ అవతరణోత్సవం నాడు. ప్రధాని నెహ్రూ ఇండోనీషియా రాయబారి డాక్టర్ సుదర్సనో గారిని అభినందించిన దృశ్యం.